

నేటి నుంచి ఎంసెట్
ఇంజనీరింగ్ తదితర కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ఎంసెట్ బుధవారం నుంచి 14వ తేదీ వరకు జరగనుంది.
8లో



'ప్రగతి'బాటలో ఆర్టీసీ
శుభకార్యాలు పెద్దసంఖ్యలో జరుగుతుండడంతో ఖమ్మం రీజియన్‌లోని ఆరు ఆర్టీసీ డిపోలకు ఆశించిన స్థాయిలో ఆదాయం వస్తోంది.
10లో

వాతావరణం
గరిష్టం / కనిష్టం 41°/ 26°
జిల్లాలో బుధవారం ఉదయం నుంచే ఎండ ప్రభావం కనిపిస్తుంది. మధ్యాహ్నానికి పలు ప్రాంతాల్లో వడగాలులు వీస్తాయి.

న్యూస్‌రీల్

కార్పొరేట్ కళాశాలల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మంమయూరిసెంటర్: ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్పొరేట్ కళాశాలల పథకానికి జిల్లాలో ఆసక్తి కలిగిన ప్రైవేట్ జూనియర్ కళాశాలల యజమానులు దరఖాస్తు చేసుకోవాలని, ఇప్పటికే రిజిస్టర్ అయిన కళాశాలలు రెన్యువల్ కోసం దరఖాస్తులు అందించాలని ఎస్సీ డీడీ కస్తాల సత్యనారాయణ సూచించారు. పదో తరగతిలో ప్రతిభ చాటిన గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉచిత కార్పొరేట్ విద్య, ఎంసెట్ శిక్షణ అందించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. రానున్న విద్యాసంవత్సరంలో విద్యార్థులను చేర్చుకునేందుకు ఆసక్తి కలిగిన కళాశాలల యజమానులు ఈనెల 15వ తేదీ లోగా ఈ–పాస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

'ఆరోగ్య మహిళ'కు మంచి స్పందన



బాలింతతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ

వైరా: రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందని డీఎంహెచ్‌ఓ బి.మాలతి వెల్లడించారు. వైరా పీహెచ్‌సీలో మంగళవారం ఆరోగ్య మహిళ ద్వారా జరుగుతున్న పరీక్షలను ఆమె పరిశీలించి మాట్లాడారు. చికిత్స కోసం వచ్చిన మహిళలతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. ఆతర్వాత ఆస్పత్రి ఆవరణలో నిర్మాణాలు, మరమ్మతులను డీఎంహెచ్‌ఓ పరిశీలించారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ రాంబాబు, వైద్యులు ఉదయలక్ష్మి, బాలకృష్ణ, బాంధవి, ధనలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోళ్లు ప్రారంభం



కొనుగోళ్లను ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్

చింతకాని: మండలంలోని నాగులవంచ సొసైటీలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట కొనుగోలు విషయంలో ప్రభుత్వం రైతులను అన్నివిధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరావు, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, డీసీఓ విజయకుమారి, మార్క్‌ఫెడ్ డీఎం సునీతతో పాటు కోవూరి పూర్ణయ్య, హన్మంతరావు, ఆలస్యం నాగమణి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 13న ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీ ప్రదర్శన

ఖమ్మం సహకారనగర్: ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వీ.పీ.గౌతమ్ సూచించారు. ఈమేరకు 'ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి పథకం – తయారీ సంస్థల క్రమబద్ధీకరణ' కింద జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యాన ఈనెల 13న ఫుడ్ ప్రాసెసింగ్ యంత్రాల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఉదయం 9నుండి సాయంత్రం 4గంటల వరకు జరిగే ప్రదర్శనకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు హాజరై బ్యాంకు సబ్సిడీలు, ఇతర వివరాలు తెలుసుకోవచ్చని వెల్లడించారు.

11న జిల్లాకు మైనార్టీ కమిషన్ సభ్యురాలు

ఖమ్మంమయూరిసెంటర్: జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ సహజాదీ ఈనెల 11న ఖమ్మంలో పర్యటించనున్నారు. ఈ విషయాన్ని మైనార్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎం.ఏ.మహమూది మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మైనార్టీ పథకాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని పేర్కొన్నారు. అలాగే, మధ్యాహ్నం 3 గంటలకు మైనార్టీ మత పెద్దలు, కుల సంఘాల నాయకులు, విద్యావేత్తలు, స్వచ్ఛంద సేవా సంస్థల బాధ్యులతో సమావేశమవుతారని వెల్లడించారు.

రాష్ట్రస్థాయిలో జిల్లా సత్తా



- ఇంటర్ ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు
- సెకండియర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో నాలుగో స్థానం
- మొదటి సంవత్సరంలో ఏడో స్థానం
- రెండు సంవత్సరాల్లోనూ బాలికలదే పైచేయి
- ప్రభుత్వ, ప్రైవేట్ విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు

ఖమ్మంసహకారనగర్: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాల్లో జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో సత్తా చాటారు. ఇంటర్మీడియట్ బోర్డు మంగళవారం ఫలితాలను విడుదల చేయగా.. మొదటి సంవత్సరం ఫలితాల్లో జిల్లా ఏడో స్థానంతో సరిపెట్టుకుంది. అయితే, ద్వితీయ సంవత్సరంలో ఫలితాల్లో మాత్రం నాలుగో స్థానం సాధించడం విశేషం.

సెకండియర్‌లో పైకి.. ఫస్టియర్ కిందకు

ఈ ఏడాది ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో పరిశీలిస్తే మెరుగ్గానే ఉన్నా ప్రథమ సంవత్సరం ఫలితాల శాతం మాత్రం తగ్గింది. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో గత ఏడాది రాష్ట్రస్థాయిలో ఏడో స్థానం దక్కగా ఈసారి 74శాతంతో నాలుగో స్థానానికి చేరింది. ఇక ప్రథమ సంవత్సరం ఫలితాలు గత ఏడాది 69శాతంతో రాష్ట్రంలో ఆరో స్థానం దక్కగా, ఈసారి 67 శాతంతో 7వ స్థానానికి పడిపోయింది.

ప్రథమ సంవత్సరం	
మొత్తం	15,450
ఉత్తీర్ణత	10,456 (67శాతం)
బాలురు	7,679
ఉత్తీర్ణత	4,822 (62 శాతం)
బాలికలు	7,771
ఉత్తీర్ణత	5,634 (72 శాతం)
ఒకేషనల్ మొత్తం	2,446
ఉత్తీర్ణత	1,364 (57శాతం)
ద్వితీయ సంవత్సరం	
మొత్తం	13,339
ఉత్తీర్ణత	9,964 (74 శాతం)
బాలురు	6,439
ఉత్తీర్ణత	4,434 (68శాతం)
బాలికలు	6,900
ఉత్తీర్ణత	5,530 (80శాతం)
ఒకేషనల్ మొత్తం	2,071
ఉత్తీర్ణత	1528 (73శాతం)

గతం నుంచి ఇలా..

ఇంటర్మీడియట్ ఫలితాలను గత ఆరేళ్లుగా పరిశీలిస్తే కరోనా సమయం మినహా... ఇతర సమయాల్లో భిన్నమైన ఫలితాలు నమోదవుతున్నాయి. ఒక ఏడాది మెరుగైన ఫలితాలు వస్తుండగా, మరో సారి తగ్గుతున్నాయి.

ప్రైవేట్ హవా

జిల్లాలోని ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు ఈసారి విజయఢంకా మోగించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం రెండేళ్ల ఫలితాల్లోనూ దాదాపు అన్ని గ్రూప్‌ల్లో టాప్ మార్కులు ప్రైవేట్ కళాశాలల విద్యార్థులకే దక్కాయి.

ప్రభుత్వం కూడా సత్తా

ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు పలువురు ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించడం విశేషం. గణనీయమైన మార్కులే కాదు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి సత్తా చాటారు. అలాగే, వివిధ యాజమాన్యాల్లోని గురుకులాలు, కేజీబీవీల్లో కూడా మెరుగైన ఫలితాల నమోదయ్యాయి.

సమాజానికి ఉపయోగపడేలా పరిశోధనలు



ఇంటర్ ఎంపీసీలో 994మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవటం ఆనందంగా ఉంది. ఇంజనీరింగ్ మంచి కళాశాలలో సీటు సాధించి సివిల్ ఇంజనీరింగ్ చేశాక సమాజానికి ఉపయోగపడేలా ఉండాలనేది నా ఆకాంక్ష. తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలుకు చెందిన మా తల్లిదండ్రులు కష్టమే నేను ఇంతటి మార్కులు సాధించేందుకు సహకరించింది. భవిష్యత్‌లో మరింత మంచి పేరు తెచ్చుకుంటాను.

– పరికపల్లి రాజేష్, 994మార్కులు, ఎంపీసీ, కృష్ణవేణి జూనియర్ కళాశాల

'సిరి' మెరిసింది..



సత్తుపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ ద్వితీయ సంవత్సరం హెచ్‌ఈసీ విద్యార్థిని దాసరి సిరి వెయ్యి మార్కులకు గాను 972మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. ఇంటర్ మొదటి సంవత్సరంలోనూ ఆమె 500మార్కులకు 489మార్కులతో టాపర్‌గా నిలవడం విశేషం. ఆమె తండ్రి దాసరి ధర్మయ్య లారీ డ్రైవర్‌గా పనిచేస్తుండగా, తల్లి స్వప్న గృహిణి. అద్దె ఇంట్లోనే నివాసముండే వీరు పిల్లల భవిష్యత్ కోసం ఎంత కష్టమైనా సంతోషంగా ఆస్వాదిస్తామని చెబుతున్నారు. ఏ రోజు పాఠాలు ఆరోజే చదవడం, అధ్యాపకుల బోధనతో ఈ విజయం సాధ్యమైందని సిరి వెల్లడించింది. ఇక ఆమె తమ్ముడు వేదరాజు సత్తుపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే మొదటి సంవత్సరం హెచ్‌ఈసీలో 378 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలవడం విశేషం.

కార్డియాలజిస్ట్ అవుతా..



కార్డియాలజిస్ట్ కావాలన్నదే నా లక్ష్యం. ఎయిమ్స్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేసి ఆ తర్వాత కార్డియాలజిస్ట్‌గా స్థిరపడతా. ఈ లక్ష్యంతోనే ఇంటర్ శ్రద్ధగా చదవగా.. 992 మార్కులు సాధించగలిగా. తల్లిదండ్రుల ప్రోత్సాహం, కళాశాల అధ్యాపకులు, యజమాన్యం బోధనతో అత్యుత్తమ మార్కులు వచ్చాయి. భవిష్యత్‌లోనూ ఇంతే శ్రద్ధగా చదివి లక్ష్యాన్ని చేరుకుంటాను.

– పి.గాయత్రి గ్రీష్మి, బైపీసీ, శ్రీచైతన్య జూనియర్ కళాశాల

మారని మిల్లర్ల తీరు

- ధాన్యం తీసుకోవడంలో అలసత్వం
- తనిఖీలు మొదలుపెట్టిన అధికారులు
- రూ.17కోట్ల ధాన్యం సీజ్



అడవిమల్లెలలోని మిల్లులో తనిఖీ చేస్తున్న పౌర సరఫరాల సంస్థ అధికారులు

సాక్షి ప్రతినిధి, ఖమ్మం: ప్రభుత్వ హెచ్చరికలను మిల్లర్లు పెడచెవిన పెడుతున్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తీసుకోవడంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. కొందరు మిల్లర్లు రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకుంటూ.. కొనుగోలు కేంద్రాల నుంచి తీసుకోవడంపై దృష్టి సారించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని పలు మిల్లర్లు ఇదే తీరుతో వ్యవహరిస్తుండటంతో అధికారులు దాడులకు సిద్ధమయ్యారు. ఈక్రమంలోనే నేరుగా కొనుగోలు చేసిన ధాన్యం వివరాల రిజిస్టర్లు నిర్వహించని పెనుబల్లి మండలం అడవిమల్లెలలోని శ్రీలక్ష్మి శ్రీనివాస పారా బాయిల్డ్ రైస్‌మిల్లులో రూ.17.84 కోట్ల విలువ చేసే ధాన్యాన్ని సీజ్ చేశారు. కలెక్టర్ వీపీ.గౌతమ్ ఆదేశాలతో సంబంధిత అధికారులు ఈ మిల్లును తనిఖీ చేయడంతో పలు అవకతవకలు బయటపడ్డాయి.

ధాన్యం తరలింపు ఆలస్యంతో..

ధాన్యం విక్రయించడానికి రైతులు కొనుగోలు కేంద్రాలకు వస్తుండగా, కాంటాలు వేశాక మిల్లులకు తరలించడంలో ఆలస్యం జరుగుతోంది. ధాన్యం మిల్లులకు తరలించే వరకు రైతులదే బాధ్యత కావడంతో నిద్రాహారాలు మాని కాపలా కాస్తున్నారు. ఇంతలోనే అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోయింది. ఆపై మళ్లీ మిల్లర్లు కొర్రీలు పెట్టడంతో అన్నదాతలకు ఇబ్బందులు ఎదురయ్యాయి.

మిల్లర్ల ఇష్టారాజ్యం..

మిల్లర్ల ఇష్టారాజ్యంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకున్న రైతులు కేంద్రాల్లోనే పడిగాపులు కాయాల్సి వస్తోంది. జిల్లాలో మొత్తం 64 రైస్ మిల్లులు ఉండగా.. 232 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కొనుగోలు కేంద్రాలకు దగ్గరలోని రైస్ మిల్లులను ట్యాగ్ చేశారు. కొన్ని మిల్లుల్లో ధాన్యం సేకరణ సజావుగా సాగుతుండగా.. ఇంకొన్నిచోట్ల మిల్లర్లు అలసత్వం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీరు కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తీసుకోకపోగా తడిసిందనే నెపంతో తరుగు తీస్తున్నారు. మరోపక్క రైతుల నుంచి నేరుగా మాత్రం ధాన్యం కొనుగోలు చేస్తున్న వీరు రిజిస్టర్లను నిర్వహించడంలేదు. .

అధికారుల తనిఖీలు..

కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని దిగుమతి చేసుకోకుండా మిల్లర్లు సాకులు చెబుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తీసుకోకుండా, రైతుల నుంచి సొంతంగా కొనుగోలు చేస్తున్నట్లు కలెక్టర్ వీ.వీ.గౌతమ్‌కు ఫిర్యాదులు అందాయి. దీంతో స్పందించిన ఆయన ఆదేశాల మేరకు అధికారులు తనిఖీలకు శ్రీకారం చుట్టారు. మంగళవారం పెనుబల్లి మండలం అడవిమల్లెలలోని శ్రీలక్ష్మి శ్రీనివాస పారా బాయిల్డ్ రైస్ మిల్లులో తనిఖీ చేయగా, నిల్వ చేసిన ధాన్యానికి రికార్డులు లేకపోవడం, సమీపంలోని కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తీసుకోవ డం లేదని తేలడంతో భారీమొత్తంలో ధాన్యం సీజ్ చేశారు. కాగా, ధాన్యం సేకరణకు మిల్లర్లు ఆటంకం కలిగిస్తే ఉపేక్షించబోమని కలెక్టర్ వీ.పీ.గౌతమ్ హెచ్చరించారు. జిల్లాలోని కొన్ని మిల్లుల బాధ్యులు తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. తరుగు పేరుతో ఇబ్బంది పెట్టినా, అన్‌లోడ్ చేసుకోకున్నా కఠినచర్యలు తీసుకుంటామని ఆయన ఓ ప్రకటనలో వెల్లడించారు.

నూటికి నూరు శాతం !

సత్తా చాటిన ఏన్కూరు, రఘునాథపాలెం గురుకులాల విద్యార్థులు

ఏన్కూరు: ఇంటర్‌మీడియట్ ఫలితాల్లో ఏన్కూరు గురుకుల కళాశాల విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించి విజయ ఢంకా మోగించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీలో 30 మంది విద్యార్థులకు 30 మంది, సెకండియర్‌లో 30మందికి 30మంది ఉత్తీర్ణులయ్యారు. ఇక ఎంపీసీ మొదటి సంవత్సరంలో 41మంది, ద్వితీయ సంవత్సరం 32మందికి గాను వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫస్టియర్ బైపీసీలో ఎస్ వెంకటకృష్ణ 440కు గాను 423 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా. ద్వితీయ సంవత్సరం బైపీసీలో బి.ఈశ్వర్ వెయ్యి మార్కులకు 934 మార్కులతో మొదటి స్థానంలో నిలిచాడు. ఇక ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో 470 మార్కులకు వి.సుధీర్ 462, ద్వితీయ సంవత్సరంలో పి.సాయివెంకట్ వెయ్యి మార్కులకు 975 సాధించాడు. ఈ మేరకు విద్యార్థులను ప్రిన్సిపాల్ టి.శ్రీనివాసరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

గురుకుల విద్యార్థుల ప్రతిభ

రఘునాథపాలెంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభ కాలేజీ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ బాలస్వామి తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో బాలాజీ 972 మార్కులు, నవీన్ 970, అనిల్ 969 మార్కులు సాధించగా, బైపీసీలో రామకృష్ణ 973, రాజేందర్ 972, రంగా 968 మార్కులు సాధించారని పేర్కొన్నారు. ఇక ప్రథమ సంవత్సరం ఎంపీసీలో విక్రమ్ నాయక్ 466, శ్రీరాం 464, సుభాష్ 464, బైపీసీలో ఉమేష్‌చంద్ర 433, జానీ 431, ఆకాష్ 428 మార్కులు సాధించారని తెలిపారు.

పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జాబ్‌మేళా

ఖమ్మంక్రైం: నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పించేలా పోలీస్‌శాఖ ఆధ్వర్యాన త్వరలోనే జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు పోలీసు కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ తెలిపారు. ఈమేరకు కమిషనరేట్ నుంచి మంగళవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ జాబ్‌మేళాను నిరుద్యోగులు పెద్దసంఖ్యలో సద్వినియోగం చేసుకునేలా పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. త్వరలోనే జాబ్‌మేళాల వివరాలు వెల్లడిస్తామని సీపీ తెలిపారు. ఇక విజుబుల్ పోలీసింగ్ ద్వారా గస్తీ, నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని, గంజాయి, రేషన్ బియ్యం, నకిలీవిత్తనాల అక్రమ రవాణాను అరికట్టాలని సీపీ సూచించారు. శాంతి భద్రతలను పరిరక్షిస్తూనే దొంగతనాలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని స్పష్టంచేశారు. పాత నేరస్తుల కదలికలపై దృష్టి సారించడం ద్వారా దొంగతనాలను కట్టడి చేయొచ్చని తెలిపారు. అనంతరం పలు అంశాలపై సీపీ సమీక్ష నిర్వహించి పోలీసుఅధికారులకు సూచనలు చేశారు.

ఇరిగేషన్ మరమ్మతులకు రూ.2 కోట్లు

ఖమ్మంఅర్బన్: జల వనరుల శాఖ పరిధిలోని నీటి సరఫరా పథకాలకు రూ.2కోట్లతో చేపట్టనున్న మరమ్మతులకు అనుమతి లభించింది. హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. జిల్లాలో ఇరవై పనులకు రూ.5కోట్లతో ప్రతిపాదనలు పంపించగా, రూ.2 కోట్ల విలువైన ఏడు పనులకు అనుమతి ఇచ్చారని సమాచారం. ఇందులో భక్తరామదాసు కాల్వకు సంబంధించి రూ.30 లక్షల విలువైన రెండు పనులు ఉన్నాయని తెలిసింది.

చేరతారా... లేదా?

- ప్రభుత్వ హెచ్చరికతో జేపీఎస్‌ల్లో ఆందోళన
- జిల్లాలో విధుల్లో చేరిన అరవై మంది
- సమ్మె కొనసాగిస్తున్న మిగతా కార్యదర్శులు

ఖమ్మం సహకారనగర్: నాలుగేళ్ల ప్రొబేషనరీ పీరియడ్ ముగిసిన నేపథ్యాన సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలనే ప్రధాన డిమాండ్‌తో సమ్మెకు దిగిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ఇప్పటికే చర్చలు జరిపినా వారు తలొగ్గకపోవడంతో మంగళవారం సాయంత్రంలోగా విధుల్లో చేరాలని, లేకపోతే టర్మినేట్ చేస్తామని అల్టిమేటం జారీ చేసింది. అయినప్పటికీ ఉదయం నుంచి సమ్మె శిబిరాల్లో కార్యదర్శులు పాల్గొన్నారు. సాయంత్రానికి జిల్లాలోని 463 మంది జేపీఎస్‌లకు గాను అరవై మంది పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరారని అధికారులు వెల్లడించారు. వీరు విధుల్లో చేరిన విషయాన్ని జెడ్పీ సీఈఓ, ఇన్‌చార్జ్ డీపీఓ వీ.వీ.అప్పారావు ధ్రువీకరించారు. ఇక విధుల్లో చేరని వారి వివరాలను ప్రభుత్వానికి నివేదించి అక్కడి నుంచి వచ్చే ఆదేశాల మేరకు వ్యవహరిస్తామని తెలిపారు.



అరెగూడెం కార్యదర్శి ఇంటికి నోటీసు అంటిస్తున్న ఉద్యోగి

ఇళ్లకు నోటీసులు

జేపీఎస్‌లను మంగళవారం సాయంత్రంలోగా విధుల్లో చేరాలని సోమవారం ప్రభుత్వం అల్టిమేటం జారీ చేసిన విషయం విదితమే. దీంతో జేపీఎస్‌ల్లో కొంత ఆందోళన నెలకొంది. క్రమబద్ధీకరణ డిమాండ్ చేస్తుండగా.. ప్రభుత్వం మొత్తానికే సర్వీస్ నుంచి తొలగిస్తామని పేర్కొనడం వారి ఆందోళనకు కారణమైంది. అయినప్పటికీ మంగళవారం సమ్మె కొనసాగించారు. సాయంత్రానికి వివిధ మండలాలకు చెందిన కార్యదర్శులు విధులు నిర్వర్తించనున్నట్లు అధికారులకు లేఖ అందజేశారు. కాగా, ప్రభుత్వం నుంచి హెచ్చరిక నోటీసులను కార్యదర్శులు తీసుకోకపోవడంతో నేలకొండపల్లిలోని పలువురు కార్యదర్శుల ఇళ్లకు నోటీసులు అందజేశారు.

మెరిశారు.. మురిపించారు

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. రాష్ట్రంలోనే మొదటి, రెండో స్థానాల్లో జిల్లా విద్యార్థులు నిలవడం విశేషం. ఇందులో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు కూడా ఉండడంతో హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి.

– సాక్షి నెట్‌వర్క్

ఉషశ్రీకి స్టేట్ ర్యాంక్


ఉషశ్రీ

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఏన్కూరు మండలం బురదరాఘవాపురంకు చెందిన విద్యార్థిని రాయపాటి ఉషశ్రీ ఎంపీసీ విభాగంలో 1000మార్కులకు 992మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మెరిసింది. ఖమ్మం శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న రాయపాటి వెంకటేశ్వర్లు, కవిత కుమార్తె ఉషశ్రీ రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించడంపై స్థానికులు అభినందిస్తున్నారు.

పేదరికం అడ్డు కాలేదు.


నిఖిల్

బోనకల్: చదువుకు పేదరికం అడ్డుకాదని నిరూపించాడు బోనకల్ మండలానికి చెందిన విద్యార్థి. ఆళ్లపాడుకు చెందిన వడ్డెబోయిన వెంకటేశ్వర్లు-లక్ష్మి దంపతుల కుమారుడు నిఖిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల విభాగంలో ఎంపీసీలో వెయ్యి మార్కులకు గాను 984 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచాడు. మండలంలోని మారుమూల గ్రామమైన ఆళ్లపాడు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తిచేశాక ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే చేరాడు. సెంట్ భూమి కూడా లేని నిరుపేద కుటుంబంలో పుట్టిన నిఖిల్ కష్టపడి చదివి జిల్లాలోనే ప్రథమ స్థానం నిలవడం విశేషం. కాగా, ఆయన తండ్రి వెంకటేశ్వర్లు మానసిక పరిస్థితి సక్రమంగా లేకపోవడంతో తల్లి లక్ష్మి కూలీ పనులు చేస్తూ కుమారుడిని చదివించగా ఆయన మట్టిలో మాణిక్యంలా మెరవడంపై గ్రామస్తులు అభినందించారు.

డాక్టర్ కావాలన్నదే నా లక్ష్యం



మొదటి నుంచి శ్రద్ధగా చదువుకొని డాక్టర్ అయి పేదలకు సేవ చేయాలన్నదే నా లక్ష్యం. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో విద్య అందుతుందనే నమ్మకంతో ఖమ్మంలోని ఏఎస్ఆర్ శాంతినగర్ జూనియర్ కళాశాలలో చేరాను. కళాశాలలో నాణ్యమైన అందుతుండటం.. ఉదయం, సాయంత్రం సమయాల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించటంతో పాటు అధ్యాపకులు, తల్లిదండ్రుల సహకారం కలిసొచ్చింది. నాన్న రైతు కాగా, అమ్మ ప్రైవేట్ ఆస్పత్రిలో స్టాఫ్ నర్సుగా విధులు నిర్వర్తిస్తూ నన్ను చదివించారు.

– తప్పేట రోహిణి, బైపీసీ, 990మార్కులు, ఏఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల

ప్రైవేట్ కళాశాలల సత్తా

ఇంటర్‌మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షల ఫలితాలను ఇంటర్ బోర్డు మంగళవారం విడుదల చేసింది. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు అత్యధిక మార్కులతో రాష్ట్ర స్థాయిలో మెరిశారు. ఈమేరకు విద్యార్థులను కళాశాలల యాజమాన్యాలు అభినందించి వివరాలను వెల్లడించాయి.

– ఖమ్మం సహకారనగర్


వివరాలు వెల్లడిస్తున్న శ్రీచైతన్య డైరెక్టర్ శ్రీవిద్య

● సత్తా చాటిన శ్రీచైతన్య..

ఇంటర్మీడియట్ ఫలితాల్లో తమ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య వెల్లడించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 470మార్కులకు ఎం.శిరీష, బి.సాయి పూజ, టి.యజ్ఞశ్రీ, కె.సదాచంద్, టి.కిరణ్‌కుమార్, ఎం.గేయ సంతోష్, కె.సిరి, సీహెచ్.భార్గవి, సీహెచ్.సింధు ప్రియ, ఇ.భావ్యశ్రీ, వి.కరుణ 467 మార్కులు సాధించారు. ఇక బైపీసీలో 440 మార్కులకు జి.కావ్య 436, ఎస్‌కె.నసీమ్ 435, సీఈసీలో ఎస్.కే.అర్మాన్‌పాషా 500 మార్కులకు 490, హెచ్ఈసీలో 500 మార్కులకు వి.లక్ష్మీశ్రీజ 484 మార్కులు సాధించారని తెలిపారు. అలాగే, సీనియర్ ఎంపీసీలో వెయ్యి మార్కులకు ఆర్.లోకేష్ 992, ఆర్.ఉషశ్రీ 992, ఎ.ఇందు 991, ఎన్.భరత్, ఎస్.డీ.సాదియా తక్వీమ్, సీహెచ్.శ్రీవాస్తవ్ 990 మార్కులు, సీనియర్ బైపీసీలో వెయ్యి మార్కులకు పి.గాయత్రి, కె.పూజిత 992మార్కులు, బి.మేఘన 991, కె.జాన్విత‌దేవి, ఎ.యామిని 990, కె.దేవి శరణ్య, సునైన 989 మార్కులు, ఎ.కీర్తి 988, ఎస్.శ్రీరామ్ 986, కె.గణేష్, వి.హరిణి 985 మార్కులు సాధించారని పేర్కొన్నారు. కాగా, సీనియర్ ఎంఈసీలో ఎ.తేజశ్రీ సాయి వెయ్యి మార్కులకు 985, సీఈసీలో నికితాదాస్ 963 మార్కులు పొందారు. ఆయా విద్యార్థులను చైర్మన్, డైరెక్టర్‌తో పాటు అకడమిక్ డైరెక్టర్ బి.సాయిగీతిక, డీజీఎం సీహెచ్.చేతన్ మాధుర్, అకడమిక్ డీన్ ఎన్.ఆర్.ఎస్.డీ.వర్మ, ఏజీఎంలు సీహెచ్.బ్రహ్మం, జి.ప్రకాష్, జి.గోపాలకృష్ణ, అధ్యాపకులు అభినందించారు.

● రెజొనెన్స్‌కు ఉత్తమ ఫలితాలు


విద్యార్థులతో కలిసి విజయచిహ్నం చూపిస్తున్న డైరెక్టర్లు నాగేంద్రకుమార్, శ్రీధర్‌రావు

ఇంటర్మీడియట్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మొదటి పది స్థానాల్లో నిలిచారని రెజొనెన్స్ కళాశాల డైరెక్టర్లు ఆర్.వీ.నాగేంద్రకుమార్, కె.శ్రీధర్‌రావు తెలిపారు. పటిష్టమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధనతో ఈ విజయం సాధ్యమైందని వెల్లడించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 470మార్కులకు పి.నందిని 467మార్కులు, ఎస్.లక్ష్మీప్రసన్న, కె.నిహారిక 466, జి.చంద్రశేఖర్ 465, ఎం.రాకేష్ సుశాంత్ 465, పి.సాయితేజ, వి.విఘ్నేష్ 465, ఎం.హైమావతి 464, జి.సింధు, సీహెచ్.హాసిని, డి.విజయదుర్గ, ఎ.త్రిష 464 మార్కులు, జి.శ్రీసాన్విత 463, కె.యశ్వంత్, కె.హేమంత్, నాగప్రణతి 463 మార్కులు సాధించారన్నారు. బైపీసీలో 440మార్కులకు ఎం.డీ.ఫర్హీన్‌బేగం 430 మార్కులు, వాసు శ్రీహిత 426, లిఖిత 425, రేణుక 423, పి.కీర్తన 422 మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో వెయ్యి మార్కులకు పి.లక్ష్మీసాయి 992, డి.వైష్ణవి 991, బి.మౌళిక 991, వై.భార్గవి 989, ఇ.సిద్ధార్థ 987, ఎం.మేఘన 987, బి.అశోక్‌కుమార్ 986, ఐ.శ్రీధర్ 985, పి.శ్రీషశ్రీ, పి.కల్యాణి 985మార్కులు సాధించారు. బైపీసీలో వెయ్యి మార్కులకు ఎండీ.నాజియా అంజాం 989, ఆర్.జాహ్నవి 983, ఎ.సాయి దర్శన 980, మమత మోహన రమ్య 980, జి.చంద్రికాలక్ష్మి 979, ఎం.సంయుక్త 979, వై.తనుష్‌కుమార్ 979, ఆర్.మానస 978, ఎం.తనీషి 978, ఎస్‌కె.అమన్ 977 మార్కులు సాధించగా డైరెక్టర్లతోపాటు ప్రిన్సిపాళ్లు వి.సతీష్, భాస్కర్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

● న్యూవిజన్ విజయదుందుభి


ప్రతిభ చాటిన విద్యార్థులతో చైర్మన్ ప్రసాద్, తదితరులు

ఇంటర్మీడియట్ ఫలితాల్లో తమ విద్యార్థులు విజయదుందుభి మోగించారని న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సీహెచ్‌జీకే.ప్రసాద్ తెలిపారు. ఈమేరకు విద్యార్థులను అభినందించిన ఆయన వివరాలు వెల్లడించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో వెయ్యి మార్కులకు పి.కావ్య, ఎన్.అఖిలేష్ వెంకట్ 991మార్కులు, వి.చంద్రసాయి అనిరుధ్, వి.హర్షిణి 989, టి.జస్మిత, కె.యశ్వంత్ చౌదరి, కె.భవ్య, కె.అక్షిత శ్రీ, పి.ఉభయేంద్ర సాయి, బైపీసీలో కె.గాయత్రి, ఎస్.కే.మలీహ తబ్జీస్ 990మార్కులు, ఏ.మోహిత్ 989, బి.షర్మిల 988, ఎం.డీ.ఇరమ్, ఎం.సుష్మ శ్రీ, కె.పూజిత 986మార్కులు సాధించారన్నారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 470మార్కులకు ఎస్.మోహన్ ఆదిత్య, ఎస్.డీ.షబానా, టి.శ్రీవిద్వత్, పి.భవిత్ 467మార్కులు, బైపీసీలో 440మార్కులకు వి.జాగృతి పవార్ 434మార్కులు, సీహెచ్.సాయి వరుణ్, పి.జ్యోతి, పి.నమ్రత, ఎస్.అఖిల 433, కె.ఐశ్వంత్‌రాం 432 మార్కులు సాధించారన్నారు. రాష్ట్రస్థాయిలో టాప్ 10మార్కుల్లో జూనియర్ విభాగంలో ఎంపీసీ నుంచి 22మంది, బైపీసీ నుంచి 15, సీనియర్ ఎంపీసీ నుంచి 40మంది, బైపీసీ నుంచి 15మంది తమ విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను చైర్మన్‌తో పాటు అకడమిక్ డైరెక్టర్ సీహెచ్.కార్తీక్, డైరెక్టర్ గోపీచంద్ అభినందించగా... కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

● ఆర్‌జేసీ సత్తా


విద్యార్థులతో గుండాల కృష్ణ

ఇంటర్ ఫలితాల్లో తమ విద్యార్థులు సత్తా చాటారని ఆర్‌జేసీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. మొదటి సంవత్సరం బైపీసీలో 440మంది మార్కులకు ఎం.హాసిని 431మార్కులు, పి.రుచిత 424, ఇందుషా 422, ఎ.సాహితి 418 మార్కులు సాధించారన్నారు. ఎంపీసీలో 470కి యు.హారిక 463, సిహెచ్. కార్తికేయ 450, సీఈసీలో 500మార్కులకు ఎం.అఖిల 400 మార్కులు సాధించారన్నారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో వెయ్యి మార్కులకు సీ.హెచ్.మల్లిఖార్జున్‌రావు 970మార్కులు, సీహెచ్.నాగరాజు 964, కె.వివేక్ 953, ఎం.నాగప్రవీణ్ 946, వై.త్రినేష్ 943, స్వేతశ్విని 943 మార్కులు, బీపీసీలో ఎం.కీర్తన 946మార్కులు, టి.మమత 943, డి.భవాని 939, సీఈసీలో జి.కుమార్ 927, శ్రీవర్షిణి 921మార్కులు సాధించగా చైర్మన్‌తో పాటు ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీపతి, ఇన్‌చార్జ్ టి.ఉపేందర్ తదితరులు అభినందించారు.

● వెలాసిటీ ప్రతిభ


విద్యార్థులతో లక్ష్మణ్‌రావు, రవి తదితరులు

ఇంటర్ ఫలితాల్లో తమ విద్యార్థులు ప్రతిభ కనబర్చారని వెలాసిటీ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ మల్లోలు రవి, ప్రిన్సిపాల్ శెట్టి లక్ష్మణ్‌రావు, అకడమిక్ డీన్ మహ్మద్ యాకూబ్ తెలిపారు. ఎంపీసీలో కేవీఎస్‌పీ.యశ్వంత్ 990మార్కులు, వినీత్ 982, హేమంత్ కుమార్ 980మార్కులు సాధించగా, బైపీసీలో ఎస్.మంజుల 966, సీఈసీలో 959, ఎస్.కే.సఫియా 929మార్కులు సాధించారన్నారు. ఇక ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఏ.నిహారిక 466, హినుజ శ్రీ ప్రియ 465, లక్ష్మీనవ్యశ్రీ 465, బైపీసీలో సంజన 461మార్కులు, శ్రీవిద్య 407మార్కులు సాధించారన్నారు. వీరితో పాటు అనేక మంది అత్యుత్తమ మార్కులు సాధించారని వెల్లడించారు.

● సత్తాచాటిన కృష్ణవేణి విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ వెంకటేశ్వరరావు తదితరులు

ఇంటర్మీడియట్ ఫలితాల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో సత్తా చాటారని కృష్ణవేణి కళాశాల డైరెక్టర్లు గొల్లపుడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో వెయ్యి మార్కులకు పి.రాజేష్ 994మార్కులు, సీహెచ్.రోహిత 990, వై.కావ్య 990, కె.యమున, పి.కావ్య 989, ఆర్.భావనస్ఫూర్తి, తేజస్విని 988, బి.అమిత, టి.సమతా, డి.మనోజ్, జి.శ్రీహాసినిరెడ్డి, సీహెచ్.వైష్ణవి 987, ఆర్.సిరి అక్షయ 986, ఎస్.మేఘశ్రీ 986, ఏ.వర్షిణి, డి.లహరి, ఎం.రష్మిత 985 మార్కులు సాధించారని పేర్కొన్నారు. బైపీసీలో సీహెచ్.లక్ష్మి 989, పి.కావ్య 989, కె.లీనాభార్గవి 987మార్కులు, ఎంఈసీలో కె.శారదా శ్రీ హిమజ 986, వి.దుర్గతన్మయి 984మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఎంపీసీలో 470మార్కులకు కె.జ్ఞానిత, ఎం.చాతుర్య, ఎం.వేణు, ఏ.నాగచైతన్య, కె.జ్యోత్స్న, డి.త్రిశిక, జి.చందన ప్రియ, కె.హర్షవర్ధన్ 466మార్కులు, వి.హాసిని, ఎం.జీవని, ఎం.చరణ్, జి.సంతోష్, ఎస్.సుమంత్, వై.వేదిక, కె.సంజయ్, ఎస్.ఈశ్వర్ 465మార్కులు సాధించారన్నారు. బైపీసీలో 440మార్కులకు కె.జిషితా దేవి, ఎస్.కే.ఫర్హాత్ అజీన్, కె.సాయికిరణ్, బి. ఉమాశ్రీ, ఎం.సాధ్వి, ఏ.దివ్య మేఘన శైవార్షిత, ఎల్.పూజిత 434మార్కులు, బి.మెర్సీ 433మార్కులు, సీఈసీలో 500మార్కులకు ఎస్.కే.సుహానా 478,ఎస్‌కె.సమీనా 475మార్కులు సాధించారన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రయ్య, అకడమిక్ ఇన్‌చార్జ్ వంశీకృష్ణ, డీన్ శేఖర్‌బాబు, ఏఓ నిరంజన్ పాల్గొన్నారు.

● హార్వెస్ట్‌కు అత్యుత్తమ ఫలితాలు


విద్యార్థులను అభినందిస్తున్న రవిమారుత్, పార్వతీరెడ్డి

ఇంటర్మీడియట్ ఫలితాల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతీరెడ్డిలు తెలిపారు. ఎంపీసీలో కె.పావని 988మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, ఏ.భానుప్రకాష్ 985, టి.సాయికేతన్‌రెడ్డి 978, ఏ.హర్షిత్ 975, టి.ఆకాంక్ష 969, జి.గణేష్‌రెడ్డి 967 మార్కులు సాధించారని పేర్కొన్నారు. అలాగే, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఏ.చంద్రసిద్ధార్థ 459, బి.గణేష్ గౌతమ్ 459, కె.శ్రవణ్‌కుమార్ 456, ఎం.వంశీ 454, ఎస్.సంధ్య 454, ఐ.రాజీవ్ 454, టి.శరత్‌కుమార్ 452, ఎం.నాగమణి 451 మార్కులు సాధించారని వారు వివరించారు.


విజయచిహ్నం చూపుతున్న విద్యార్థులు, యాజమాన్యం

● ఎస్ఆర్ విద్యార్థుల ప్రతిభ

ఇంటర్మీడియట్ ఫలితాల్లో తమ విద్యార్థులు అసాధారణ ఫలితాలు సాధించారని ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో డి.అనిత, వి.శ్రీజ 467 మార్కులు, ఎస్.మణిచందన 466, నందిత, ఎస్.హరిణి, ఎస్.శివ 466 మార్కులు, పడిమల సౌమ్య 465 మార్కులు, బి.భువనేశ్వరి 464, జి.భావన, వి.షరీఫున్నీసా, ఎస్.కే.నజ్మీన్, ఎ.సాత్విక్‌రెడ్డి, కె.స్ఫూర్తి, వి.పావని, నిహారిక 464 మార్కులు, ఎస్.కే.ఆదిల్ అర్మాన్ 464, బి.వర్షిత, ఎం.అమర్‌నాథ్‌రెడ్డి, ఎస్.రుషిరెడ్డి 464 మార్కులు సాధించారు. బైపీసీలో ఎ.లిఖిత 435, డి.రుగ్విత రోజ్ 434, సీహెచ్.తేజస్విని 433, సీహచ్.నికిత్ 431 మార్కులు పొందారు. ఈ సందర్భంగా చైర్మన్‌తోపాటు డైరెక్టర్లు సంతోష్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, సీఈఓ సురేందర్‌రెడ్డి, జోనల్ ఇన్‌చార్జి విజయభాస్కరరెడ్డి, డీన్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

క్లుప్తంగా

మైనార్టీ గురుకుల పాఠశాల భవనాలకు ప్రతిపాదన

నేలకొండపల్లి: జిల్లాలో మైనార్టీ గురుకుల పాఠశాలలకు పక్కా భవనాల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపించామని జిల్లా మైనార్టీ శాఖ అధికారి ఎంఏ.మహమూదీ తెలిపారు. మండలంలోని గువ్వలగూడెంలో మైనార్టీ గురుకుల పాఠశాలకు కేటాయించిన స్థలాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. రెవెన్యూ అధికారులతో కలిసి హద్దులు నిర్ణయించాక మాట్లాడారు. నేలకొండపల్లి, ఖమ్మంలో రెండు, మధిర, వైరా, సత్తుపల్లిలో ఉన్న గురుకుల పాఠశాలలకు భవనాలు మంజూరు చేయాలని ప్రభుతాన్ని కోరామని, గువ్వలగూడెం గురుకుల బాలికల పాఠశాల కోసం సర్వే నంబర్ 178/పీలో 2.12 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందని చెప్పారు. సలానికి ఫెన్సింగ్ వేసేందుకు రూ.3.5 లక్షలు మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో సోహెల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎంసెట్

ఖమ్మం సహకారనగర్: ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ఎంసెట్ ఈనెల 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరగనుంది. జిల్లాలో ఎనిమిది పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేయగా, 15,492మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఖమ్మంలో ఆరు, సత్తుపల్లిలో ఏర్పాటుచేసిన రెండు కేంద్రాల్లో ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహిస్తారు. కాగా, ఇంజనీరింగ్ పరీక్షకు 8,700మంది, అగ్రికల్చర్ అండ్ మెడికల్ పరీక్షకు 6,792మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఈనెల 10, 11వ తేదీల్లో అగ్రికల్చర్ అండ్ మెడికల్ పరీక్ష ఉదయం 9నుంచి 12గంటల వరకు, 12, 13, 14వ తేదీల్లో ఇంజనీరింగ్ పరీక్ష మధ్యాహ్నం 3నుంచి 6గంటల వరకు నిర్వహిస్తామని అధికారులు వెల్లడించారు.

ప్రశాంతంగా ఏఈఈ పరీక్ష

ఖమ్మం సహకారనగర్: టీఎస్‌పీఎస్‌సీ ఆధ్వర్యాన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఏఈఈ) ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన పరీక్ష రెండో రోజైన మంగళవారం ప్రశాంతంగా ముగిసింది. ఎనిమిది కేంద్రాల్లో ఉదయం పరీక్షకు 1,340మందిలో 808మంది, మధ్యాహ్నం పరీక్షకు 1,340మందిలో 799మంది హాజరయ్యారని అధికారులు వెల్లడించారు.


రైస్ మిల్లులో ధాన్యం సీజ్

- విలువ రూ.17కోట్ల పైమాటే...
- రిజిస్టర్లు సక్రమంగా లేకపోవడంతో చర్యలు

పెనుబల్లి: ధాన్యం సేకరణ, ప్రభుత్వానికి సీఎంఆర్ ఇచ్చే విషయంలో ముప్పతిప్పలు పెడుతున్న రైస్‌మిల్లర్లపై చర్యలకు అధికారులు సిద్ధమయ్యారు. ఈక్రమంలోనే పెనుబల్లి మండలం అడవిమల్లెలలోని ఉన్న శ్రీసాయి లక్ష్మి శ్రీనివాసా పారా బాయిల్డ్ రైస్ మిల్లుపై అందిన ఫిర్యాదులతో సివిల్ సప్లయీస్ అధికారులు సోమవారం రాత్రి నుంచి మంగళవారం వరకు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రికార్డులు సరిగ్గా లేని రూ.17,84,37,924 విలువైన ధాన్యాన్ని సీజ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని దిగుమతి చేసుకునే సమయాన క్వింటాకు ఏడు కిలోల వరకు తరుగు తీస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదులు అందాయి. దీంతో ఆయన ఆదేశాల మేరకు సివిల్ సప్లయీస్ సత్తుపల్లి డీటీ సత్యనారాయణ ఆధ్వర్యంలో అధికారుల బృందం రైస్ మిల్లులో తనిఖీలు చేయగా పలు అక్రమాలు బయటపడ్డాయి. ఈనెల 7, 8వ తేదీల్లో కొనుగోలు కేంద్రాల నుంచి తీసుకున్న ధాన్యం లెక్కలు నమోదు చేయకపోగా, మిల్లు యజమాన్యం సొంతంగా కొనుగోలు చేసి ధాన్యం వివరాలను కూడా 'బీ' రిజిస్టర్‌లో నమోదు చేయడం లేదని తేలింది. దీనికి తోడు రిజిస్టార్ అందుబాటులో లేకపోవడం, ధాన్యపు బస్తాలు లెక్కించేందుకు వీలు లేకుండా ఉండడంతో రూ.17,84,37,924 విలువైన ధాన్యాన్ని సీజ్ చేసి 6ఏ కేసు నమోదు చేసినట్లు డీఎస్ఓ రాజేందర్, సివిల్ సప్లయీస్‌డీటీ సత్యనారాయణ తెలిపారు. కాగా, సీజ్ చేసిన ధాన్యంలో గత ఖరీఫ్ సీజన్‌లో కొనుగోలు కేంద్రాల నుంచి తీసుకున్న రూ.9,88,99,200 విలువైన 48,480 క్వింటాళ్లు, ఈసారి సేకరించిన రూ.4,89,38,784 విలువైన 24,889 క్వింటాళ్ల ధాన్యం, మిల్లు యజమాన్యం సొంతంగా కొనుగోలు చేసిన రూ.3.06కోట్ల విలువైన 15 వేల క్వింటాళ్ల ధాన్యం ఉన్నట్లు వెల్లడించారు. ఈమేరకు ఇదే మిల్లుల్లో ధాన్యాన్ని మర ఆడించి సీఎంఆర్‌గా ప్రభుత్వానికి అప్పగించే బాధ్యతలను సమీపంలోని మారుతీ రైస్ మిల్ యజమాని సత్యప్రసాద్‌కు కట్టబెట్టారు. తనిఖీల్లో మధిర సివిల్ సప్లయీస్ డీటీ రామచందర్‌రావు, ఖమ్మం టెక్నికల్ మేనేజర్ రామచందర్‌రావు, సివిల్ సప్లయీస్ ఆర్ఐ కిరణ్‌కుమార్, పెనుబల్లి ఆర్ఐ భాస్కర్ పాల్గొన్నారు.

ఖమ్మం నియోజకవర్గంలో 3,08,403 మంది ఓటర్లు

- ప్రతి ఒక్కరు ఆధార్‌తో ఓటర్ ఐడీ అనుసంధానం చేసుకోవాలి
- కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి


మాట్లాడుతున్న కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి

ఖమ్మంమయూరిసెంటర్: ఓటరు జాబితాలో జరిగిన చేర్పులు, మార్పులు, తొలగింపుల అనంతరం ఈ ఏడాది జనవరి 5వ తేదీ వరకు ఖమ్మం నియోజకవర్గంలో 3,08,403 మంది ఓటర్లుగా నమోదు కాబడినారని కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి అన్నారు. చీఫ్ ఎలక్టోరల్ అధికారి ఆదేశాల మేరకు మంగళవారం కేఎంసీ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని ఓటర్ల నమోదు, చేర్పులు, తొలగింపులు, ఇతర అంశాలపై రాజకీయ నాయకులతో చర్చించి, ఓటర్ల జాబితా గురించి వివరించారు. కమిషనర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లలో 48 శాతం పురుషులు, 51 శాతం మహిళలు ఉండగా.. ఇతరులు ఒక శాతం ఉన్నారన్నారు. ఫారం-6, 6ఏ, 7, 8 దరఖాస్తుల వివరాలను కమిషనర్ పార్టీల నాయకులకు సూచించారు. ఇక ప్రతి ఓటర్ తన ఓటర్ గుర్తింపు కార్డును ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని కమిషనర్ సూచించారు. ఓటర్లలో అవగాహన కల్పించేందుకు రాజకీయ పార్టీలు చొరవ చూపాలన్నారు. దీనిపై ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత బూత్ లెవల్ అధికారులను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ తహసీల్దార్ శైలజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

ఖమ్మంక్రైం: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. జీఆర్పీ ఎస్ఐ భాస్కర్‌రావు కథనం ప్రకారం.. ఖమ్మం శుక్రవారిపేటకు చెందిన పందిరి కొండలు(58) ప్రకాష్‌నగర్ వైపు వెళ్లడానికి వెంకటగిరి బ్రిడ్జి వద్ద మంగళవారం పట్టాలు దాటుతుతండగా రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేసే కొండలుకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అన్నం పౌండేషన్ బాధ్యులు అమరేశ్వరరావు తదితరులు మృతదేహన్ని మార్చురీకి తరలించారు.

చెట్టు పైనుంచి పడి కల్లుగీత కార్మికుడు..

ఎర్రుపాలెం: మండలంలోని అయ్యవారిగూడెంకు కల్లు గీత కార్మికుడు ఆరేపల్లి రామారావు (62) తాటి చెట్టు పైనుంచి మృతి చెందాడు. కల్లు గీస్తూ జీవనం సాగించే రామారావు రోజు మాదిరిగానే మంగళవారం కూడా గ్రామ సమీప పొలంలోని తాటి చెట్ల కల్లు గీసేందుకు వెళ్లాడు. చెట్టు ఎక్కిన ఆయన కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడడంతో అక్కడక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. కాగా, రామారావు మృతి సమాచారాన్ని గీతకార్మికులు మధిర ఎక్సైజ్ పోలీసులకు సమాచారం ఇచ్చారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ...

మధిర: పట్టణంలోని ఆర్సీఎం చర్చి రోడ్డులో ఒంటరిగా నివసిస్తున్న ధనలక్ష్మి(48) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుండటంతో చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. రెండు రోజుల క్రితమే ఆమె మృతి చెంది ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈమేరకు ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ, జ్యోతి సహకారంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు మధిర టౌన్ పోలీసులు తెలిపారు.

ఆహారం వికటించి మహిళ...

ఖమ్మంరూరల్: మండలంలోని గూడురుపాడుకు చెందిన పాముల కళావతి(45) తాను తిన్న ఆహారం వికటించడంతో మృతి చెందింది. ఈనెల 3న కళావతికి కోడలు శిరీష ఇచ్చిన కోడిగుడ్డు దోసె తిని పడుకుంది. మరుసటి రోజు వాంతులు, విరేచనాలు అవుతుండడంతో ఆర్ఎంపీకి చూపించాక ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈమేరకు ఆమె కు వెంకన్న ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపారు.

విషప్రయోగంతో చేపలు మృతి


మృతి చెందిన చేపలు

తిరుమలాయపాలెం: ఖమ్మం మండలంలోని బీరోలు పెద్ద చెరువులో గుర్తు తెలియని వ్యక్తులు విషం కలపడంతో టన్నుల కొద్ది చేపలు మృతి చెందాడు. బీరోలు పెద్ద చెరువును మత్స్య పారిశ్రామిక సంఘం నుండి బయ్యా మల్లయ్య లీజ్‌కు తీసుకుని చేపలు పెంచుతున్నాడు. కాగా, సోమవారం చేపల వేట జరుగుతున్న సమయాన కొందరు సభ్యులు అయనతో గొడవ పడి బెదిరించాడు. మంగళవారం తెల్లవారుజామున చూసే సరికి సుమారు 35 టన్నుల చేపలు మృతి చెందడంతో విషప్రయోగం చేసినట్లు గుర్తించి పోలీసులకు మల్లయ్య ఫిర్యాదు చేశాడు.

క్లుప్తంగా...



యాదాద్రిలో బంగారు పుష్పాల బిగింపు

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయ పశ్చిమ పంచతల రాజగోపురం ద్వారాలకు బంగారం పూతతో తయారు చేసిన పుష్పాలు, రేకులను అమర్చే పనులను శిల్పులు వేగంగా చేస్తున్నారు. సోమవారం రాత్రి పనులను ప్రారంభించిన శిల్పులు ఒక వైపు ద్వారాన్ని పూర్తి చేశారు. మరో వైపు పనులు మంగళవారం రాత్రి చేపట్టారు. ద్వారాలకు బంగారుపూతతో తయారు చేసిన పుష్పాలు, రేకులు బిగించడంతో నూతన కళ సంతరించుకుంది.

బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ

రాజ్యసభ సభ్యుడు కృష్ణయ్య వినతి

కాచిగూడ (హైదరాబాద్): బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కోరారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ప్రతినిధులు నీల వెంకటేష్, గొరిగ మల్లేష్ యాదవ్‌లతో కూడిన ప్రతినిధి బృందం ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో మంగవారం జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హన్స్‌రాజ్ గంగారాం అహిర్‌కు వినతి పత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ కులాలకు ఏ రంగంలో కూడా వాటా దక్క లేదని వివరించారు. జాతీయ బీసీ కమిషన్ జోక్యం చేసుకొని బీసీలకు అన్ని రంగాల్లో వాటా ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఉగ్ర ముఠాపై పంజా!

హెచ్‌యూటీ సంస్థ సానుభూతిపరుల ఇళ్లలో సోదాలు ● ఐదుగురిని అదుపులోకి తీసుకున్న అధికారులు..

సాక్షి, హైదరాబాద్: మధ్యప్రదేశ్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్), రాష్ట్ర నిఘా వర్గాలు సంయుక్తంగా హైదరాబాద్‌లో మంగళవారం చేపట్టిన ఆపరేషన్‌లో ఐదుగురు హిజ్బ్ ఉత్ తహరీర్ (హెచ్‌యూటీ) సంస్థ ఉగ్రవాద అనుమానితులు చిక్కారు. ఈ మాడ్యుల్‌కు సూత్రధారిగా ఉన్న మహ్మద్ సలీం.. ఓ మెడికల్ కాలేజీలో డిపార్ట్‌మెంట్ హెడ్‌గా పనిచేస్తుండగా, పట్టుబడినవారిలో ఒక దంత వైద్యుడు, ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉండటం కలకలం రేపుతోంది. ఈ ఐదుగురినీ ఏటీఎస్ అధికారులు పీటీ వారెంట్‌పై భోపాల్‌కు తరలించారు. ఇదే సమయంలో మధ్యప్రదేశ్‌లోనూ ఏటీఎస్ అధికారులు మరో 11 మంది హెచ్‌యూటీ సంస్థ సభ్యులను అరెస్టు చేశారు. వారందరినీ అక్కడి కోర్టులో హాజరుపర్చగా.. ఈ నెల 19వ తేదీ వరకు వారిని ఏటీఎస్ కస్టడీకి అప్పగించింది.



అరెస్ట్ చేసిన వారిని భోపాల్ కోర్టుకు తరలిస్తున్న మధ్యప్రదేశ్ ఏటీఎస్ పోలీసులు. (ఇన్‌సెట్లో) సలీం

■ **ఐసిస్ ఉగ్రవాద సంస్థకు అనుబంధంగా..**

అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ ఐఎస్ఐఎస్‌కు అనుబంధంగా హెచ్‌యూటీ సంస్థ పనిచేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు, ఉగ్రవాదులకు సానుభూతిపరులను తయారుచేస్తున్నట్టు ఆరోపణలు ఉన్న ఈ సంస్థ.. భారత్ సహా 50కిపైగా దేశాల్లో ఉనికిలో ఉంది. మన దేశంలో దీనిపై నిషేధం లేదు. కొంతకాలం నుంచి హెచ్‌యూటీ సంస్థ ఎక్కడికక్కడ మాడ్యూల్స్‌ను తయారు చేసుకుంటూ విస్తరిస్తోంది. తమకు ఆకర్షితులైన వారికి శిక్షణ ఇవ్వడానికి ప్రత్యేకంగా ఆర్మ్‌డ్ వింగ్‌ను ఏర్పాటు చేసుకుంది. సోషల్ మీడియాలో గ్రూపులనూ నిర్వహిస్తోంది. కేడర్‌కు ప్రమాదకర ఆయుధాల వినియోగంతోపాటు రసాయన, జీవాయుధాల (కెమికల్, బయోలాజికల్) దాడులు చేసేలా.. వీటికి సంబంధించి ఎవరికి వారు మెటీరియల్ సిద్ధం చేసుకునేలా తర్ఫీదు ఇస్తోంది.

■ **మధ్యప్రదేశ్ నుంచి వచ్చి ఇక్కడ మాడ్యూల్..**

భోపాల్‌కు చెందిన యాసీర్ హెచ్‌యూటీలో కీలకంగా వ్యవహరిస్తున్నాడు. తనతో కలసి చదువుకున్న సౌరభ్‌రాజ్ వైద్యను మతం మార్చుకుని, హెచ్‌యూటీలో చేరేలా ప్రోత్సహించాడు. మహ్మద్ సలీంగా పేరుమార్చుకున్న సౌరభ్.. 2019లో హైదరాబాద్‌లోని గోల్కొండ బాబాబజార్ మోతీ మహల్‌కు వలస వచ్చాడు. హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ కాలేజీలో ఫార్మాస్యూటికల్ బయోటెక్నాలజీ విభాగాధిపతిగా ఉద్యోగంలో చేరాడు. మరోవైపు కొన్నేళ్ల కింద ఒడిశా నుంచి హైదరాబాద్‌కు వలస వచ్చిన దేవీప్రసాద్ పాండ కొన్నేళ్ల క్రితమే మతం మార్చుకుని అబ్దుర్ రెహ్మాన్‌గా మారాడు. గోల్కొండలోని ధన్కోక ప్రాంతంలో నివాసం ఉంటూ.. ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో క్లౌడ్‌సర్వీస్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. ఇక హైదరాబాద్‌లోని హఫీజ్‌బాబా నగర్‌కు చెందిన ఆటోడ్రైవర్ బస్క వేణుకుమార్ కూడా కొన్నేళ్ల క్రితం మతం మార్చుకుని మహ్మద్ అబ్బాస్ అలీగా మారాడు.

సలీం ఈ ఇద్దరితోపాటు గోల్కొండ బడాబజార్‌కు చెందిన దంత వైద్యుడు షేక్ జునైద్, జగద్గిరిగుట్ట మగ్దూంనగర్‌కు చెందిన మహ్మద్ హమీద్, జవహర్‌నగర్‌లోని శివాజీనగర్‌కు చెందిన మహ్మద్ సల్మాన్‌లను ఆకర్షించాడు. తనతో సహా ఆరుగురితో హెచ్‌యూటీ మాడ్యూల్‌ను ఏర్పాటు చేశాడు. మరోవైపు మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో యాసీర్ నేతృత్వంలో 11 మంది మరో మాడ్యూల్ కార్యకలాపాలు ప్రారంభించింది.

■ **మూడు నెలల పాటు నిఘా పెట్టి..**

యాసీర్, సలీంల మాడ్యూల్స్ ఉగ్రవాద దాడులకు సిద్ధమవుతున్న విషయంపై మధ్యప్రదేశ్ ఏటీఎస్ అధికారులకు మూడు నెలల క్రితం జాతీ నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. అప్పటి నుంచి తెలంగాణ నిఘా వర్గాల సాయంతో ఏటీఎస్ అధికారులు వీరిపై కన్నేసి ఉంచారు. అన్ని అంశాలను నిర్ధారించుకుని.. మంగళవారం తెల్లవారుజామున అటు భోపాల్‌లో, ఇటు హైదరాబాద్‌లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. భోపాల్‌లో 11 మంది పట్టుబడగా.. హైదరాబాద్‌కు చెందిన మాడ్యూల్‌లో మహ్మద్ సల్మాన్ మినహా ఐదుగురిని పట్టుకున్నారు. మహ్మద్ సలీం ఇంటి నుంచి రెండు ఎయిర్‌గన్‌లు, పిల్లెట్స్, కత్తులు, గొడ్డళ్లతో పాటు ఉగ్రవాద సాహిత్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఐదుగురిని పీటీ వారెంట్‌పై భోపాల్‌కు తరలించారు. పరారీలో ఉన్న మహ్మద్ సల్మాన్ కోసం రాష్ట్ర పోలీసులు గాలిస్తున్నారు.

అనంతగిరి అడవుల్లో క్యాంప్.. హైదరాబాద్‌లో రెక్కీ..

యాసీర్, సలీంల నేతృత్వంలోని 17 మంది ప్రత్యేకంగా రాకెట్ చాట్ యాప్ ద్వారా సంప్రదింపులు జరిపారు. తుపాకులు, కత్తులు, గొడ్డళ్లను వినియోగించి ఎవరికి వారుగా 'లోన్ వూల్ఫ్ ఎటాక్స్ (ఒంటరిగానే ఎవరిపైనైనా దాడిచేసి కలకలం రేపడం)'చేయాలని.. అవసరమైనప్పుడు బాంబులు తయారు చేసి జనసమ్మర్ద ప్రాంతాల్లో విరుచుకుపడాలన్నది వీరి పథకం. ఇందుకోసం అఫ్గానిస్తాన్‌లో అమెరికా బలగాలతో పోరాడిన ఐసిస్ మాడ్యుల్స్‌ను ఆదర్శంగా తీసుకున్నారు. రెండు మాడ్యూల్స్‌కు చెందిన 17 మంది కొన్నినెలల కింద వికారాబాద్ అనంతగిరి అడవుల్లో క్యాంపు నిర్వహించారు. ఎవరిని టార్గెట్‌గా ఎంచుకోవాలి? ఏ విధంగా దాడులకు దిగాలనేది చర్చించుకున్నారు. తర్వాత హైదరాబాద్ నగరంలో రెక్కీ చేశారు. పలు కీలక ప్రాంతాల్లో డ్రోన్లతోనూ రెక్కీ చేసి.. దాడులకు సన్నాహాలు చేసుకున్నారు. ఆన్‌లైన్ ద్వారా సంప్రదింపుల్లో ఉంటూ దాడులకు మెటీరియల్‌ను సిద్ధం చేసుకునే పనిలో పడ్డారు.

■ **నిషేధం విధించేలా..**

హెచ్‌యూటీ సంస్థపై 2021లో తమిళనాడులో ఓ కేసు నమోదైంది. దాన్ని దర్యాప్తు చేసిన 'నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ)'గతేడాది అభియోగపత్రాలు దాఖలు చేసినట్టు అధికారులు తెలిపారు. తాజా పరిణామాల నేపథ్యంలో ఈ సంస్థపై నిషేధం విధించేలా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయనున్నట్టు వెల్లడించారు.

ఐసిస్ కన్నా ప్రమాదకరంగా హెచ్‌యూటీ!

ఉగ్రవాద సంస్థ ఐసిస్‌కు అనుబంధంగా హిజ్బ్ ఉత్ తెహ్రీర్ (హెచ్‌యూటీ) సంస్థ పనిచేస్తున్నట్టు ప్రచారమున్నా.. దాని మూలాలు ఎప్పటి నుంచో ఉన్నాయి. 1952లో ఇజ్రాయెల్‌లోని జెరుసలేంలో స్థాపితమైన ఈ సంస్థ.. ప్రస్తుతం లండన్ ప్రధాన కార్యాలయంగా పనిచేస్తోంది. యూరప్‌తోపాటు ఆసియాలోని ముస్లిం ప్రభావిత దేశాలకు విస్తరించింది. పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఇండోనేషియాలో దీని ఉనికి ఎక్కువ. నేరుగా ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడకపోవడంతో చాలా దేశాల్లో దీనిపై నిషేధమేదీ లేదు. అయితే ఐసిస్ ఉగ్రవాద సంస్థ పతనం అనంతరం ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు హెచ్‌యూటీ ప్రయత్నిస్తున్నట్టు అంతర్జాతీయ నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ సంస్థ ఐసిస్ కన్నా ప్రమాదకరంగా మారుతోందని.. రసాయన, జీవాయుధాల వినియోగంపై కేడర్‌కు శిక్షణ ఇస్తోందని హెచ్చరించాయి. భారత్‌లో హెచ్‌యూటీ కార్యకలాపాల విస్తరణపై అంతర్జాతీయ భద్రతా సంస్థల నుంచి కేంద్ర ప్రభుత్వానికి సమాచారం అందిందని సమాచారం. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా నిఘా పెట్టినట్టు అధికారవర్గాలు చెప్తున్నాయి.





కె.పూజ



విజయ్‌రాయ్

ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులతో ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి

ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్ విజయకేతనం

హన్మకొండ చౌరస్తా: ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎస్ఆర్ విద్యాసంస్థ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల అధినేత వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి అభినందించారు. సెకండియర్‌లో కె.పూజ 994 సాధించగా, ఐదుగురు విద్యార్థులు 993 సాధించారని వరదారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బైపీసీ సెకండియర్‌లో విజయ్‌రాయ్ 992, వర్ష 991, మరో నలుగురు 990 మార్కులు సాధించారని తెలిపారు. ఫస్టియర్ ఎంపీసీలో 470 మార్కులకు గాను 10 మంది విద్యార్థులు 467, 45 మంది 466 సాధించారని తెలిపారు. బైపీసీలో 440 మార్కులకు ఐదుగురు విద్యార్థులు 436 మార్కులు సాధించినట్లు చెప్పారు.



టాపర్స్‌తో ట్రినిటీ కళాశాల విద్యాసంస్థల చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి, అధ్యాపకులు

ఇంటర్ ఫలితాల్లో 'ట్రినిటీ' ప్రభంజనం

కరీంనగర్: ఇంటర్మీడియట్ ఫలితాల్లో కరీంనగర్‌లో ట్రినిటీ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్వితీయ ప్రతిభ కనబరిచారు. సెకండియర్ ఎంపీసీలో కె.నిఖిత, ఎం.మానస 990 మార్కులు, ఇద్దరు విద్యార్థులు 989, ఇద్దరు 988, ఇద్దరు 987 మార్కులు సాధించారు. బైపీసీలో చంద్రశేఖర్ 989 మార్కులు, ఐదుగురు విద్యార్థులు 988, ఇద్దరు 985, ఎంఈసీలో ఆర్.సాత్విక 986 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో వి.ఆశ్రిత, ఎం.శ్రావ్య 467, ఆరుగురు విద్యార్థులు 466 మార్కులు సాధించారు. బైపీసీలో ఎన్.గంగశ్రీ 436 మార్కులు, కె.రాణి 435, రిదా హర్షణ్ 434 మార్కులు సాధించారు. ఎంఈసీలో కె.పూజ 470, సీఈసీలో డి.వర్షిణి 489 మార్కులు సాధించారు.



టాపర్స్‌తో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

సత్తాచాటిన 'ఆల్ఫోర్స్'

కొత్తపల్లి(కరీంనగర్): కరీంనగర్‌లోని ఆల్ఫోర్స్ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటారు. రాష్ట్రస్థాయిలో రాణించిన విద్యార్థులను ఆల్ఫోర్స్ చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అభినందించారు. సెకండియర్ ఎంపీసీలో ఎస్.హర్షిత, ఎస్.ఉజ్వల్, ఎస్.హారిణి, జి.వినీత, కె.రాజశేఖర్ 992 మార్కులు సాధించారు. బైపీసీలో ఎస్.నిహారిక 992 మార్కులు సాధించారు. ఎంఈసీలో సి.హెచ్.మనీషా, జి.అమూల్య 988 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో పది మంది విద్యార్థులు 467 మార్కులు, బైపీసీలో ఏ.శ్రీనిధి 437, ముగ్గురు 436 మార్కులు, ఎంఈసీలో ఎం.వినమ్రత 488 మార్కులు సాధించారు.

జిల్లా వార్తలు

గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లలో ఉన్న గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్‌గా విధులు నిర్వర్తించేందుకు ఆసక్తి ఉన్న మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఉమాదేవి తెలిపారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, స్టాటిస్టిక్స్ అధ్యాపకుల పోస్టులు ఒక్కొక్కటితో పాటు లైబ్రేరియన్ పోస్ట్ ఒకటి ఖాళీగా ఉందని పేర్కొన్నారు. ఆయా సబ్జెక్టుల్లో పీజీతో పాటు నెట్ లేదా సెట్ అర్హత లేదంటే పీహెచ్‌డీ కలిగిన వారు తెలంగాణ గిరిజన సంక్షేమ డిగ్రీ వెబ్‌సైట్ ద్వారా ఈనెల 16 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఏపీఓ, డీడీ

భద్రాచలంటౌన్: ఐటీడీఏ ఆధ్వర్యాన అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ఇప్పిస్తున్న గ్రూప్–4 ఉచిత శిక్షణను గిరిజన యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఐటీడీఏ ఏపీఓ జనరల్, గురుకులాల ఇన్‌చార్జ్ ఆర్‌సీఓ డేవిడ్‌రాజ్ సూచించారు. భద్రాచలం వైటీసీ భవనంలోని గ్రూప్–4 శిబిరాన్ని మంగళవారం డీడీ రమాదేవితో కలిసి సందర్శించిన ఆయన అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందజేసి మాట్లాడారు. అభ్యర్థులు 210 మందికి నెల పాటు ఉచిత వసతితోపాటు భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణను యువత సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ, ఫ్యాకల్టీలు వేణు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అర్బన్ పార్క్‌ను సందర్శించిన పీసీసీఎఫ్

ఇల్లెందురూరల్: ఇల్లెందు మండలంలోని అటవీశాఖ ఆధ్వర్యాన నిర్మించిన అర్బన్ పార్క్‌ను పీసీసీఎఫ్ డోబ్రియల్ మంగళవారం రాత్రి సందర్శించారు. పార్క్ నిర్మాణం పూర్తికాగా, ప్రారంభోత్సవ ఏర్పాట్లను ఆయన పరిశీలించి అధికారులకు సూచనలిచ్చారు. పార్క్‌ను ప్రారంభించేగాలోగా సందర్శకులు వస్తే అనుమతించాలని, అందుకోసం ప్రత్యేకంగా టికెట్ కౌంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీసీఎఫ్ భీమానాయక్, డీఎఫ్ఓ రంజిత్‌నాయక్, ఎఫ్‌డీఓ అప్పయ్య, ఎఫ్ఆర్ఓ నాగేశ్వరరావు, డీఆర్ఓ స్మాలన్‌రాజ్ పాల్గొన్నారు.

'ప్రగతి'బాటలో ఆర్టీసీ

- ఉమ్మడి జిల్లాలోని డిపోలకు పెరుగుతున్న ఆదాయం
- సంస్థకు కలిసొస్తున్న శుభకార్యాలు
- వారం రోజులుగా లాభాల బాట
- ఖమ్మం రీజియన్‌కు రాష్ట్రస్థాయిలో గుర్తింపు



కొత్తగూడెం ఆర్టీసీ డిపో

చుంచుపల్లి: ఆర్టీసీలో చేపడుతున్న పలు సంస్కరణలతో ఏడాది కాలంగా సంస్థలో మూస ధోరణికి బ్రేక్ పడింది. ఆర్టీసీని నష్టాల నుంచి గట్టెక్కించడానికి ఇది కొంతమేర దోహదపడుతోంది. అంతేకాక సంస్థ సరికొత్త ఆలోచనలతో ప్రయాణికులను ఆకట్టుకునే సేవలతో మరింత చేరువవుతోంది. ఆర్టీసీలో ఇప్పటికే కార్గో సేవల ద్వారా అన్ని డిపోలు అదనపు ఆదాయం రాబడుతూ సానుకూల ఫలితాలు సాధిస్తున్నాయి. ఇక మే నెల ఆరంభం నుంచి ప్రయాణికుల ఆదరణ పెరగడంతో ఆదాయపరంగానూ కలిసి వస్తోంది. ఏప్రిల్‌లో మూఢాలు ఉండడంతో శుభకార్యాలు జరగలేదు. దీంతో ప్రయాణికుల సంఖ్య భారీగా తగ్గి.. దాదాపు అన్ని డిపోలు రోజువారీ ఆదాయం గణనీయంగా కోల్పోయాయి. ఒక్కో డిపోలో రోజువారీ నిర్దేశిత లక్ష్యంలో రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు ఆదాయం తగ్గగా.. డిపోల మెయింటెనెన్స్ ఖర్చులకు కూడా కటకటగా మారింది. ఇక ఈ నెల ఆరంభం నుంచి ఆర్టీసీకి ఆదాయ పరంగా మంచి ఘడియలు వచ్చాయి. గడిచిన వారం రోజులుగా పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు కలిసిరావడంతో డిపోల పరిధిలో ఆదాయం ఒక్కసారిగా పెరిగింది. ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లో ప్రయాణికులు ఎక్కువ సంఖ్యలో ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తుండడం రాబడి పెరగడానికి దోహదపడుతోంది. రీజియన్‌లోని ఖమ్మం, సత్తుపల్లి, మధిర, కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు డిపోలు సోమవారం వరకు భారీగా లాభాలు ఆర్జించాయి. అధిక ఆదాయం రాబట్టి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందాయి. ఇప్పటికే తీవ్ర నష్టాల్లో సతమతమవుతున్న ఆర్టీసీ డిపోలకు ఈ ఎనిమిది రోజుల్లో వచ్చిన లాభాలు కొంత ఊరట కలిగిస్తున్నాయి.

8 రోజుల్లో రూ.64.96 లక్షలు..

ఆర్టీసీ ఖమ్మం రీజియన్‌లోని ఆరు డిపోల పరిధిలో మొత్తం 545 బస్సు సర్వీసులు నడుస్తున్నాయి. ప్రతి రోజూ రెండు లక్షల కిలోమీటర్ల మేర సర్వీసులు తిరుగుతున్నాయి. రీజియన్ నుంచి హైదరాబాద్‌కు ఎక్కువ సర్వీసులు నడుస్తుంటాయి. నిత్యం 1.30 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగిస్తుంటారు. రీజియన్‌లోని ఆరు డిపోల్లో ఖమ్మం, భద్రాచలం ఆదాయం రాబట్టడంలో అగ్రభాగంలో నిలుస్తుంటాయి. ఈ నెల 3 నుంచి వరుసగా శుభ ముహూర్తాలు ఉండటంతో ఆర్టీసీకి ఆదాయం బాగా కలిసొచ్చింది. మే నెలతో పాటు జూన్ 14 వరకు శుభ ముహూర్తాలు ఉండటం సంస్థకు కలిసిరానుంది. ఈ నెలలో ఇప్పటివరకు ఆదాయ పరంగా మంచి లాభాలు పొందిన రాష్ట్రంలోని 45 డిపోల్లో భద్రాచలం, కొత్తగూడెం, మణుగూరు, ఖమ్మం, సత్తుపల్లి, మధిర డిపోలకు చోటు దక్కడం విశేషం. రీజియన్‌లోని డిపోలకు సోమవారం నాటికి ఖర్చులన్నీ పోను రూ.64.96 లక్షల మేర ఆదాయం సమకూరింది. ఇందులో కొత్తగూడెం డిపోకు గత ఎనిమిది రోజుల్లో వచ్చిన రాబడి మొత్తం రూ.1.09 కోట్లు రాగా, డిపో ఖర్చులు పోగా రూ.7.58 లక్షల మేర లాభం వచ్చింది. భద్రాచలం డిపోకు రూ.1.72 కోట్లు ఆదాయం రాగా, డిపో ఖర్చులు పోను రూ.16.11 లక్షల లాభం సమకూరింది. మణుగూరు డిపోకు ఈ నెల 8 వరకు రూ.1.30 కోట్ల ఆదాయం సమకూరగా, డిపో ఖర్చులు పోగా రూ. 6.74 లక్షలు, సత్తుపల్లి డిపోకు రూ.1.52 కోట్ల ఆదాయం సమకూరగా, ఖర్చులు పోను రూ.9.18 లక్షలు, ఖమ్మం డిపోకు రూ.2.52 కోట్ల ఆదాయం రాగా, డిపో ఖర్చులు పోగా రూ.25.35 లక్షల మేర లాభాలు వచ్చాయి. మధిర డిపో మాత్రమే ఆదాయ పరంగా కాస్త వెనుకబడింది. ఇప్పటి వరకు ఈ డిపోకు రూ.96 లక్షలు మేర ఆదాయం మాత్రమే సమకూరింది. ఇక్కడ వచ్చిన ఆదాయం, ఖర్చులు సమానంగా ఉన్నాయి.

లాభాలు రావడం శుభ పరిణామం



గత నెల ఆర్టీసీకి కొంత మేర నష్టాలే మిగిలాయి. ఎండల తీవ్రతతో ప్రయాణికుల సంఖ్య భాగా తగ్గడం, శుభకార్యాలు లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఏప్రిల్‌లో రీజియన్‌లోని ఒక్కో డిపో రోజువారీగా భారీగా నష్టపోవాల్సి వచ్చింది. ఇక మే నెల ఆరంభం నుంచి శుభ ముహూర్తాలు ఉండడంతో ఆర్టీసీ ఆదాయం క్రమంగా పుంజుకుంటోంది. గత వారం రోజుల్లో డిపోలు లాభాల బాట పట్టడం శుభ పరిణామం.

– ఎస్తేరు ప్రభులత, ఆర్ఎం



మంత్రికి వినతిపత్రం ఇస్తున్న వెంకటవీరయ్య

మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి: రాష్ట్ర పురపాలక శాఖామంత్రి కల్వకుంట్ల తారక రామారావును సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మంగళవారం హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధికి రూ.60 కోట్లు కేటాయించడంపై కేటీఆర్‌కు కృతజ్ఞతలు చెప్పిన ఎమ్మెల్యే, అభివృద్ధి పనుల శంకుస్థాపనకు హాజరుకావాలని కోరారు. అంతేకాక మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు.

నేడు ఈటల రాజేందర్ పర్యటన

తిరుమలాయపాలెం: మాజీ మంత్రి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ బుధవారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించనున్నారు. ఈ విషయాన్ని బీజేపీ నాయకుడు మేక సంతోష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పాతర్లపాడు, బీరోలు, పాలేరుల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి రైతుల సమస్యలు తెలుసుకుంటారని వెల్లడించారు.

బూటకపు ఎన్‌కౌంటర్లను ఖండించండి

మావోయిస్టు కిష్టారం ఏరియా కమిటీ కార్యదర్శి రాజు

చర్ల: బూటకపు ఎన్‌కౌంటర్లను ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు ఖండించాలని మావోయిస్టు పార్టీ కిష్టారం ఏరియా కమిటీ కార్యదర్శి రాజు పిలుపునిచ్చారు. ఈమేరకు మంగళవారం ఆయన పేరిట ఒక లేఖ విడుదలైంది. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పుట్టపాడు ప్రాంతంలో కూంబింగ్ చేపట్టిన పోలీసులు పుట్టపాడు గ్రామస్తులంతా తునికాకు సేకరణకు వెళ్లినప్పుడు గ్రామాన్ని చుట్టిముట్టి ఒంటరిగా ఉన్న సోడి మాడను పట్టుకొని కాల్చిచంపారని ఆరోపించారు. పోలీసులు ఎన్‌కౌంటర్‌లో చనిపోయినట్లు చెబుతున్న సోడి మాడ మావోయిస్టు కాదని, సాధారణ పౌరుడేనని తెలిపారు. పీఎల్‌జీఏ కార్యకర్త రాజేష్‌ను కూడా బూటకపు ఎన్‌కౌంటర్‌లోనే హతమార్చారని వెల్లడించారు. ఆదివాసీ గ్రామాలపై దాడులు, ఆది వాసీలను విచక్షణారహితంగా కొట్టడం, కాల్పులు జరపడం ఇటీవల పోలీసులకు పరిపాటిగా మారిందని ఆరోపించారు. మావోయిస్టు పార్టీ, పీఎల్‌జీఏ, విప్లవ ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నేతలను నిర్మూలించే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలీసులతో కూంబింగ్ చేయిస్తున్నారని పేర్కొన్నారు.

సుక్మా ఎన్‌కౌంటర్ బూటకం

దుమ్ముగూడెం: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా బెజ్జి పోలీస్‌స్టేషన్ పరిధి దంతేశ్‌పురం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ బూటకమని మావోయిస్టు సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి గంగ ఓ లేఖలో పేర్కొన్నారు. మృతిచెందిన ఇద్దరూ సంస్థ సభ్యులేనని, నెల క్రితం వారు పార్టీని వీడి సొంత గ్రామానికి తిరిగి వచ్చి సాధారణ జీవితం గడుపుతున్నారని తెలిపారు. కానీ ఎన్‌కౌంటర్ జరిగినట్టు పోలీసులు చెబుతున్న దంతేశ్‌పురం అటవీ ప్రాంతంలో మావోయిస్టుల బృందం సంచరించలేదని ఆమె స్పష్టం చేశారు. గొల్లపల్లి ఎల్ఓఎస్ కమాండర్ మడ్కం ఎర్ర, ఎల్ఓఎస్ సభ్యురాలు పొడియం భీమ్‌ను సుక్మా పోలీసులు అదుపులోకి తీసుకుని హతమార్చారని ఆరోపించారు.

మాదిరి పాఠ్యపుస్తకం ఎంతో ప్రయోజనకరం

సత్తుపల్లిటౌన్: తల్లిదండ్రులకు ఆర్థిక భారం, విద్యార్థులకు సంచిబరువు తగ్గించే విధంగా తయారు చేసిన మాదిరి పాఠ్యపుస్తకం ఎంతో ప్రయోజనకరంగా ఉందని, వచ్చే విద్యాసంవత్సరం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని తెలంగాణ విద్యాశాఖామంత్రి సబిత ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం సత్తుపల్లికి చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బి.మధుసూదన్‌రాజు, పీఆర్టీయూ రాష్ట్ర ప్రతినిధులు చిత్తలూరి ప్రసాద్, బీరెల్లి కమలాకర్‌రావు, పింగళి శ్రీపాల్‌రెడ్డి మంత్రి సబిత ఇంద్రారెడ్డిని కలిసి వేమన భాషామృతం మాదిరి పాఠ్యపుస్తకాన్ని అందించారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని విద్యాశాఖ డైరెక్టర్ దేవసేనకు ఈ పుస్తకాన్ని పంపించి వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు గుర్రం చెన్నకేశవరెడ్డి, జయపాల్‌రెడ్డి ఉన్నారు.



మంత్రి సబితాఇంద్రారెడ్డికి మాదిరి పాఠ్యపుస్తకాలను అందజేస్తున్న దృశ్యం

భయం..భయంగా గడిపాం

ఇంఫాల్ నుంచి ఇంటికి చేరుకున్న హర్షవర్ధన్

ఏన్కూరు : కళ్లెదుటే కాల్పులు.. అప్పుడప్పుడూ పేలుతున్న బాంబులు.. కాలుతున్న ఇళ్లు.. ఇలా నాలుగు రోజుల పాటు ఇంఫాల్ భయం భయంగా గడిపామని మండలంలోని రాంనగర్ తండాకు చెందిన ధర్మసోత్ హర్షవర్ధన్ చెప్పాడు. అనేక ఇబ్బందుల నడుమ ఇంఫాల్ నుంచి ఇంటికి చేరుకున్న హర్షవర్ధన్.. మంగళవారం 'సాక్షి'తో మాట్లాడాడు. అక్కడి వాతావరణం చూస్తే ఇంటికి చేరుకుంటామా లేదా అని భయం వేసిందని చెప్పాడు. అక్కడి దృశ్యాలను మరిచిపోలేకపోతున్నానని, ఇంటికి వచ్చాక కొంత భయం తగ్గిందని వివరించాడు. ఈ నెల 22 నుంచి జూన్ 2 వరకు సెకండ్ సెమ్ పరీక్షలు జరగాల్సిన తరుణంలో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణ యుద్ధంలా మారిందని, పరీక్షలు ఆన్‌లైన్ ద్వారా నిర్వహిస్తారో లేక వచ్చే సంవత్సరమే పెడతారో తెలియదని అన్నాడు. కాగా, మంగళవారం ఉదయం హర్షవర్ధన్ ఇంటికి రాగానే తల్లిదండ్రులు రమేష్, కవిత అతడిని చూసి భావోద్వేగానికి లోనయ్యారు.



తల్లిదండ్రులతో హర్షవర్ధన్